# భాషం సైదులు మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బొల్లం

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

**చిలుకూరు, జనవరి 20 (ఆంధ్రప్రభ) :** మండలం లోని బేతవోలు ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ బాషం సైదులు అనారోగ్యం చికిత్స పొందుతూ సోమవారం వైద్యశాలలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చైర్మన్‌గా సొసైటీకి సైదులు చేసిన సేవలను కొనియాడారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో డీసీసీబీ డైరక్టర్ కొండా సైదులు, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జానర్ధన్, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్. మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు జానిమియా, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకీ రామాచారీ, ప్రధాన కార్యదర్శి అంబాల రాంబాబు దొడ్డ సురేష్ , వివిధ పార్టీల నాయకులు వేనపల్లి వెంకటేశ్వర రావు, ఉపేందర్, పల్లా రంగయ్య, బుడిగం లింగయ్య, బుడిగం రామారావు, కడారు లింగయ్య మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ నాయ కులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# నూతన చైర్ పర్సన్ తిరుపమ్మకు సన్మానం

తిరుపమ్మను సన్మానిస్తున్న నాయకులు

**నడిగూడెం :** కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్‌ను నడిగూడెం మండలం చెందిన పలువురు నాయకులు పెద్దలు యువకులు కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్, పగడాల ప్రభాకర్ పద్మ, ఎక్స్ వైస్ ఎంపీపీ బడేటి వెంకన్న, సీనియర్ నాయకులు దేవ బత్తిని రమేష్, కాసాని వెంకటేశ్వర్లు, పాలడుగు ప్రసాద్, అర్జున్ రావు, ఉపేదర్, పుల్లయ్య, కాసాని విమల, వెంకన్న, చలపతి, రాంరెడ్డి, వేంకటేశ్వర్లు, వెంకన్న, బాణాల నాగరాజు, శివలింగం శివకృష్ణ, రాము, భారీ వెంకన్న, అబ్బిరెడ్డి శ్రీను, మురళి, తిరుమలి, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కులాలను ప్రభుత్వం గుర్తించాలి : నాగిళ్ల

**కోదాడ, జనవరి 20 ( ఆంధ్ర ప్రభ) :** మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని వెనుకబడిన మా కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలని మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య డిమాండ్ చేశారు. ఇటికల మధు అధ్యక్షతన మంగళవారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేటలో కోదాడ మండల మాస్టన్ కుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వెనుకబడిన మా కులం హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, కనీసం కుల ధ్రువీకరణ పత్రం కూడా మండల కేంద్రంలోని తాసిల్దార్ ద్వారా కాకుండా ఆర్డీఓ ద్వారా ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. గత కొంతకాలంగా హక్కుల కోసం పోరాడుతున్నామని అదే ధోరణిని ప్రదర్శించేందుకు పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీల ఏర్పాటు ముగిసిన అనంతరం ఈనెల 25వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నా మని ఈ బహిరంగ సభ ద్వారా మా సత్తా ఏంటో చాట్ చెప్తామన్నారు. మండల కమిటీలో స్థానం లేనివారు రాష్ట్ర కమిటీ లో తప్పనిసరిగా స్థానం కల్పిస్తామని, ప్రతి కుల బంధువులు బహిరంగ సభకు హాజరై విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మండల కమిటీ అధ్యక్షులు నాగేల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రారాము, కార్యదర్శి సులోమన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇటుకల నాగరాజు, నాగిల్లి గోపి, నాగిల్లి చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, ఎంకన్న, చిన్నోడు పాల్గొన్నారు.

నూతన కమిటీని సన్మానిస్తున్న నాయకులు

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**మోతె, జనవరి 20 (ఆంధ్రప్రభ) :** మోతె మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో నేడు (మంగళవారం) నుంచి 24(శుక్రవారం) వరకు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం మోతె, రాఘవపురం ఎక్స్ రోడ్డు, గోపతండ, నేరేడుహాయి, రాఘవపురం, నామవరం, రాంపురం తండా, కర్కాయల గూడెం, సిరికొండ, అప్పన్నగూడెం, బుధవారం హుస్సేనాబాద్, తుమ్మగూడెం, నరసింహాపురం, విభలాపురం, మామిళ్ళగూడెం, బల్లుతండా, బిక్య తండా, అన్నారిగూడెం, ఉర్లుగొండ, గురువారం బుర్కచర్ల, తుమ్మలపల్లి, సర్వారం, కూడలి, బోడ బండ్లగూడెం, కొత్తగూడెం, శుక్రవారం గోల్ తండ, రావికుంట తండా, లాల్ తండా, రావి పహాడ్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికి రేషన్ కార్డులు సంబంధించి వివరాలు గ్రామ సభ ముందు ఉంచబడతాయని, రేషన్ కార్డు ఇందరమ్మ ఇళ్ల కోసం జాబితాల్లో లేని వాళ్లు గ్రామ సభల్లో నూతనంగా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఎంపీడీవో ఆంజనేయులే

**నడిగూడెం :** ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ సోమవారం తెలిపారు, గ్రామసభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,రెవెన్యూ అగ్రికల్చర్ లకు సంబంధించిన అంశాలపై గ్రామ సభలు నిర్వహించునున్నట్లు ఎంపీడీవో ఎస్డి ఇమామ్ తెలిపారు.

**నేటి నుంచి ప్రజా పాలన గ్రామ సభలు...**

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో మంగళవారం నుండి రెండు రోజుల పాటు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లుగా తహసీల్దార్ ధృవకుమార్, మండల ఇన్ ఛార్జి ఎంపీడీవో జగదీష్‌లు సోమవారం విలేకరులకు తెలిపారు. మంగళవారం మండలంలోని చిలుకూరు, ఆర్లే గూడెం, కొమ్ముబండ తండా, రామాపురం, నారాయణపురం, బేతవోలు, సీత్లాతండా, ఆచార్యుల గూడెం, జానకీ నగర్, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో బుధవారం రామచంద్ర నగర్,కొండాపురం, మాధవ గూడెం, చెన్నారిగూడెం, సీతరాంపురం, పోలేని గూడెం, దూదియాతండ గ్రామాల్లో నిర్వహించనట్లుగా తెలిపారు. రేషన్ కార్డు ఇందరమ్మ ఇళ్ల కోసం జాబితాల్లో లేని వాళ్లు గ్రామ సభల్లో నూతనంగా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న రమేష్

**మునగాల :** సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల పరిధిలోని వెంకటరాంపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కీత రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల కింద మంజూరైన రూ. 5 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు అభివృద్ధి పనుల నిధులు కేటాయించడంలో తమ వంతుగా సహకారాన్ని అందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడినటువంటి మంత్రి ఎమ్మెల్యే లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామెల్ కాంగ్రెస్ పార్టీ మునగాల మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి మైలర్ శెట్టి సైదయ్య కోడి. నరసయ్య నాగేశ్వరరావు మైనర్ శెట్టి నరేష్ దొంగరి వీరభద్రం ఎం సతీష్ రాంబాబు సుధాకర్ పిచ్చయ్య రామనర్సు ప్రసాద్ కృష్ణయ్య సంధ్యల కోటయ్య, దొంగరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


APTUS

**ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**

8జి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

అనుబంధం IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు 1. శ్రీ షేక్ జానీపాషా, 2. శ్రీమతి షేక్ షఫీయా బేగం మరియు 3.శ్రీ షేక్ జాని వారికి డిమాండ్ నోటీసు తేది: 28-10-2024 జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు ఎడిఎంఇ లోన్, లోన్ ఖాతా నెం. TSURYA0026777 కొరకు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.7,51,076/- (ఏడు లక్షల యాభై ఒక్క వేల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలుమరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 17వ రోజు జనవరి 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం" చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే మొత్తం రూ.7,87,581/- (ఏడు లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) 06.01.2025 నాటికి మరియు ఆపై వడ్డీ కొరకు **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్13 యొక్క ఉపసెక్షన్(8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

**స్థిరాస్తి వివరణ**

వార్డు నెం.1, బ్లాక్ నెం.01, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి, సూర్యాపేట రెవెన్యూ, సూర్యాపేట మండలం, సూర్యాపేట జిల్లా, సూర్యాపేట సబ్‌రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నల్లగొండ, సూర్యాపేట పరిధిలో ఉన్న విస్తీర్ణం 85చ.గ.లు, 71.07చ.మీ.లకు తత్సమానం, సర్వే నెం.825 (ఏపిఐ నెం1043002511) పరిధిలో ఇంటి నెం.1-1-183/3/1 యొక్క భాగం కలిగిన ఇల్లు పూర్తిగా. భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతపర్చిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** షేక్ బాఫర్ యొక్క ఇల్లు, **దక్షిణం:** చిమల క్రిను యొక్క ఇల్లు, **తూర్పు:** షేక్ ఖాజాలీ యొక్క ఇంటి భాగం, **పడమర:** చిమల క్రిను యొక్క ఇల్లు మరియు రోడ్డు.

తేది : 17-01-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: సూర్యాపేట ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జస్పోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెలిపిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నిర్వుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ అవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512391 | కర్నాటి శ్రీకాంత్ | తండ్రి కర్నాటి | ఇంటి నెం.1-22, కొయ్యలగూడెం, చౌటుప్పల్ మండలం, నల్లగొండ, ఆంధ్రప్రదేశ్ - 508252 | 18-07-2024 | 1,31,121.01 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



APTUS

**ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**

8జి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్,చెన్నై-600 010, టెలిఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన SARFAESI Act యొక్క అనుబంధం IV (రూల్8(1))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **"లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

| క్ర. సం | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/ల సహరుణగ్రహీత/ల & గ్యారంటార్ల పేరు | తనఖా ఆస్తుల యొక్క వివరణ | డిమాండు నోటీసు తేది | డిమాండు నోటీసు చెల్లించవలసిన బకాయి మొత్తం(రూ.) | స్వాధీనత చేపట్టిన తేది & రకం |
|---|---|---|---|---|---|---|
| 1. | ASURY A0115572 | 1. శ్రీ మహ్మద్ అసీఫ్ మరియు 2. శ్రీమతి మహ్మద్ షహెదా బేగం | దిగువ ఆస్తి యావత్తు: 158.86 చ.మీ.లకు సమానమైన 190 చ.గ.ల విస్తీర్ణంతో నెం.: 1-80 కలిగిన ఇల్లు, నివాస ఏరియా వద్ద సూర్యాపేట మునిసిపాలిటీ, సూర్యాపేట రెవెన్యూ, సూర్యాపేట మండలం, సూర్యాపేట జిల్లా, సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నల్గొండ **సరిహద్దులు: ఉత్తరం:** మహ్మద్ ముంతాజ్ ఇల్లు, **దక్షిణం:** 20 అడుగుల రోడ్డు, **తూర్పు:** మహ్మద్ అన్వర్ ఇల్లు, **పడమర:** 30 అడుగుల రోడ్డు. | 28-10-2024 | రూ.10,50,309/- (పది లక్షల యాభై వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) 06.01.2025 నాటికి | 17-01-2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| 2. | ASURY A0041381 | 1. శ్రీమతి నిమ్మల బక్కమ్మ 2. శ్రీ నిమ్మల వెంకన్న మరియు 3. శ్రీ నేమ్మ నరేష్ | దిగువ ఆస్తి యావత్తు: 90.69 చ.మీ.లకు సమానమైన 108.47 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.: 310 లో ఫ్లాట్ కలిగిన ఓపెన్ ఫ్లాట్, బ్లాక్ నెం.6 వద్ద వార్డు నెం.1, శ్రీరాం నగర్ మెయిన్‌పై, ఇంటీరియర్ నివాస ఏరియా రెవెన్యూ, సూర్యాపేట మునిసిపాలిటీ, నల్గొండ జిల్లా, సూర్యాపేట పరిధి సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్, సూర్యాపేట సరిహద్దులు: భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతచేయబడిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** సుధాకర్ రెడ్డి ఇల్లు, **దక్షిణం:** లక్కరాజు పాండురంగయ్య యొక్క ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఏపికే పీరయ్య యొక్క ఖాళీ ఫ్లాట్, **పడమర:** 30 అడుగుల రోడ్డు. | 13-12-2022 | రూ.7,32,221/- (ఏడు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) 06.01.2025 నాటికి | 17-01-2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| 3. | ASURY A0078886 | 1. శ్రీ లక్ష్మజాదారి దేవులపల్లి 2. శ్రీమతి స్రవంతి దేవులపల్లి మరియు 3. శ్రీ పిండిపోలు సత్యనారాయణ | దిగువ ఆస్తి యావత్తు: 313.13 చ.మీ.లకు సమానమైన 374.50 చ.గ.ల విస్తీర్ణంతో ఇం.నెం. 5-54/1 కలిగిన ఇల్లు ఎస్ అన్నారం గ్రామ పంచాయతీ వద్ద ఎస్ అన్నారం రెవెన్యూ, మండలం పరిషత్ పెన్‌పహాడ్, జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సూర్యాపేట సరిహద్దులు: భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతచేయబడిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** బతబోయిన సత్యం ఇల్లు, **దక్షిణం:** బజారు, **తూర్పు:** దేవులపల్లి సైదులు ఇల్లు, **పడమర:** దేవులపల్లి వెంకన్న ఇల్లు. | 16-06-2023 | రూ.7,33,188/- (ఏడు లక్షల ముప్పై మూడు వేల ఒక వంద ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) 06.01.2025 నాటికి | 17-01-2025 లాంఛనప్రాయ స్వాధీనత |

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

తేది : 17-01-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : నల్గొండ ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్